జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 4 - సంచిక: 65 | వెల (Price) రూ.2.00 | హైదరాబాద్ | 1 నవంబర్ 2025 | శనివారం | 4 పేజీలు


## సీఎం రేవంత్‌ను కలిసిన జిల్లా నేతలు

### - సుదర్శన్ రెడ్డికి పదవి ఇచ్చిన నందుకు కృతజ్ఞతలు



(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

సీఎం రేవంత్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా నేతలు శనివారం కలిశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు మోహన్ రెడ్డి, నగేష్ రెడ్డి ,సునీల్ రెడ్డి అనిల్ ఇరవత్రిలు సీఎంను కలిశారు. సీనియర్ నేత అయిన సుదర్శన్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చినందుకు వారంతా సీఎం కు కృతజ్ఞతలు చెప్పారు. మరో సుదర్శన్ రెడ్డి సైతం సతీసమేతంగా సీఎం రేవంత్ దంతులను కల్సి కృతజ్నతలు చెప్పారు.

## జేఎన్టీయూ హాస్టల్ గదిలో.. విద్యార్థి ఆత్మహత్య..

(హైదరాబాద్, ఇదీ సంగతి)

హైదారాబాద్ లోని జేఎన్టీయూ లో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య కు పాల్పడ్డాడు మోతె (మం) పెద్దరాజు తండాకు చెందిన విద్యార్థి భానోతు రవీందర్ నాయక్ (21)బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నా డు. తన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. విద్యార్థి ఆత్మహత్యపై అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు... ఘటన యాజమాన్యమే బాధ్యత వహించా లంటూ మృతుడి బంధు వుల ఆందోళనకు దిగారు. దీనితో కాలేజీ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది, పోలీసులు రంగంలోకి దిగారు.



## రాజీ మార్గమే రాజమార్గం

### - నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్

(నిజామాబాద్ క్రైం, ఇదీ సంగతి)

కేసుల విషయంలో రాజి మార్గమే రాజా మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జి. వి. ఎన్ భారత లక్ష్మీ తెలిపారు. ప్రజల విస్తృత ప్రయోజనాలకు పెద్దపీఠ వేస్తు నవంబర్ 15 న కోర్టు ప్రాంగణాలలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని తన చాంబర్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు లతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. రాజీపడదగిన 1328 క్రిమినల్ కేసులను గుర్తించామని , వాటిని లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విబేధాలు వచ్చినప్పుడు సర్దుకుని రాజీ మార్గంలో వెళ్లడమే ఉత్తమమని పేర్కొన్నారు. ఆర్మూర్ , బోధన్ కోర్టు ప్రాంగణాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్ జరుగుతుందని ఆమె వివరించారు. లోక్ అదాలత్ వైపు వెళ్లే మార్గానికి కక్షిదారులను ప్రోత్సహించాలని పౌర సమాజానికి జిల్లా జడ్జి విజ్ఞప్తి చేశారు. మనిషి సంఘజీవి అని సమాజంలో అందరితో కలిసి శాంతియుతంగా జీవించే సమయాలలో సమస్యల విషవలయంలో చిక్కుకోరాదని ఆమె అన్నారు. శాంతియుత సహజీవనమే ప్రజల జీవన విధానంగా మారాలని ఆమె సూచించారు. ప్రజల న్యాయపరమైన వివాదాలు, త్వరితిగతిన రాజీపద్ధతి విధానంలో పరిష్కరించుకోవడానికి న్యాయసేవల చట్టం అత్యుత్తమని ఆమె తెలియజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్ కు పోలీసు శాఖ సంపూర్ణ మద్దతునిస్తు, విజయవంతానికి కృషి చేస్తుందని తెలిపారు. చిన్న చిన్న క్రిమినల్ కేసులు, క్షణిక ఆవేశంలో చేసిన రాజీ పడదగిన కేసులు స్పెషల్ లోక్ అదాలత్ పరిష్కరించుకోవాలనిఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ మానస పుత్రిక " స్పెషల్ లోక్ అదాలత్ " అని ఆయన అభివర్ణించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మితో కలిసి, సమన్వయము చేసుకుంటు ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతానికి ప్రత్యేక కార్యాచరణతో కలిసి నడుస్తున్నామని ఆయన అన్నారు. అందరి దారులు ప్రత్యేక లోక్ అదాలత్ వైపు కదలాలని అకాక్షించారు. తదుపరి న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ న్యాయవాదులను , న్యాయమూర్తులను , పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటు న్యాయ వివాదాలను న్యాయార్థుల అభీష్టం మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## శబరిమలకు మహా పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్‌పాల్

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

ఇందూరు పట్టణం నుండి కేరళలోని పవిత్రమైన శబరిమల అయ్యప్ప ఆలయం వరకు మహా పాదయాత్రకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం నాడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "భక్తి , నియమ నిష్టలు మన భారతీయ సంస్కృతికి ఆధ్యాత్మిక పునాది. నిజామాబాద్ నుండి కేరళ వరకు జరుగుతున్న మహా పాదయాత్ర అనేది కేవలం భౌతిక ప్రయాణం మాత్రమే కాదు అది ఆంతరిక సాధన, ఆత్మీయ మార్గం. ఇలాంటి పాదయాత్రలు యువతలో ధార్మిక చైతన్యాన్ని, నియమశీలతను పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యతను బలపరుస్తాయన్నారు. అయ్యప్ప



స్వామి భక్తుల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసే శక్తి, ప్రసాదించాలని ఆ మణికంఠుడిని ప్రార్థిస్తున్నాను. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ మహా పాదయాత్రలో పురంశెట్టి నంద కిషోర్, నూరు రాజేందర్, వేణు, సాయిరెడ్డి, సుధాకర్, దీపక్, గంగా ప్రసాద్ తదితర భక్తులు పాల్గొంటున్నారు. వీరందరూ శబరిమల స్వామి దర్శనం కోసం నిజామాబాద్ నుంచి సుమారు 1500 కి.మీ. దూరాన్ని పాదయాత్రగా పూర్తి చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ప్రజా ప్రతినిధులు, అయ్యప్ప సేవా సంఘ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ధర్మపురి సంజయ్‌ను కలిసిన మెట్టు కుమార్‌గల్లి మున్నూరు కాపు సంఘం సభ్యులు



(నిజామాబాద్, ఇదీ సంగతి)

నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంజయ్ ని మెట్టు కుమార్ గల్లి మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు కలిసి ధర్మపురి సంజయ్ కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు బంటు బలరాం, ప్రధాన కార్యదర్శి పండు, ప్రవీణ్, కోశాధికారి దువ్వ వెంకట్, వైస్ ప్రెసిడెంట్ గోపురాజు మెట్టు రాజేశ్వర్, బంటు రాము, గోపు అనిల్, దుబ్బయ్య, సహాయ కార్యదర్శి జిలకర లక్ష్మణ్, నుగురి ప్రశాంత్, సకినాల రాజేందర్, పెద్దకాపు గోపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.